**వివక్షకు వ్యతిరేకంగా విధానం**

**రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్.డి.టి.)**

**1)లక్ష్యం:**

వివక్షకు వ్యతిరేకమైన స్ఫూర్తి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్.డి.టి.) యొక్క దర్శనము, దీక్ష మరియు ధర్మములో జీర్ణించుకున్నది. సామాజిక సామరస్యాన్ని, శాంతియుత సహ జీవనాన్ని పెంపొందిస్తూ, ప్రజల మరియు ప్రకృతి యొక్క అవసరాల పట్ల సమతూకాన్ని పాటిస్తూ, ఆదరణ చూపే న్యాయ మరియు పర్యావరణ హిత సమాజాన్ని సృష్టించడమే మా దర్శనం. మా న్యాయ సమాజ దర్శన సాధనలో, వివక్ష లేకపోవడం ఒక ముందస్తు షరతు.

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టులో సురక్షితమైన, వైవిధ్యమైన మరియు సౌకర్యవంతమైన పని స్థలం ఉండేటట్లు చూడటమే ఈ విధాన లక్ష్యం.

**2) వివక్షా వ్యతిరేక విధానం:**

పని చేసే స్థలంలో వివక్షా రాహిత్యాన్ని గురించి మరియు నియామకాలలోను, సేవల వినియోగంలో లేదా అమ్మకందారుల ఎంపికలో సమాన అవకాశాలను గురించిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు అంతర్గత విధానాన్ని ప్రకటించడమే ఈ విధాన లక్ష్యం.

ఒక వ్యక్తి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఉద్యోగంలో ఉన్నా లేకపోయినా, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఆవరణలలో ఎవ్వరిపట్ల గాని వివక్ష చూపకపోవడం కూడా ఈ వివక్షా వ్యతిరేక విధానంలో ఉన్నది.

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు వివక్ష చూపదు. అంతేకాక, పని స్థలంలో, ఆర్.డి.టి ఆవరణలన్నిటిలో; ఉద్యోగ నియామకాలలో లేదా సేవల వినియోగంలో లేదా అమ్మకందారుల ఎంపికలో, మతం, జాతి, కులం, లింగం, లైంగిక వైఖరి, జెండర్ ఉనికి, వైకల్యం, హెచ్.ఐ.వి. స్థితి, ప్రాతిపదికన ఎట్టి వివక్షను చూపదు. మరి ఏ ఇతర రకమైన వివక్షను కూడా చూపదు (ఇప్పటినుండి దీనిని 'వివక్షా లక్షణాలు' అని పేర్కొంటాము).

ఎవరైనా వ్యక్తి లేదా ప్రాణి తాను 'వివక్షా లక్షణాల' ప్రాతిపదికన వివక్షకు గురైనట్లు విశ్వసిస్తే, ఆ విషయాన్ని సాధ్యమైనంత తొలి అవకాశంలో, బోర్డు ట్రస్టీల దృష్టికి లేదా ఈ విధాన పాలనకు బోర్డుచే నియమించబడిన కమిటీ దృష్టికి లేదా వ్యక్తుల దృష్టికి తీసుకురావాలని ప్రోత్సహిస్తున్నాము.

ఈ విధానంలో వివరించబడిన అవకాశాలను వినియోగించుకున్నందుకు లేదా ఫిర్యాదు చేసినందుకు, సమాచారాన్ని ఇచ్చినందుకు లేదా విచారణలో పాల్గొన్నందుకు, లేదా ఈ విధాన పాలనకు సంబంధించిన మరి ఏ ఇతర కార్యకలాపంలో అయినా పాల్గొన్నందుకు ఏ వ్యక్తి గాని శిక్షించబడటం, ప్రతీకారం తీర్చుకోబడటం, లేదా ఉద్యోగంలో తగ్గించబడటం జరగదు.

ఏ రకమైన వివక్ష అయినా సరే లేదా చట్ట ఉల్లంఘనగా ఉండే ఏ ఇతర చర్య లేదా ప్రవర్తన అయినా, సంబంధిత చట్ట నిర్దేశాల మరియు వాటి అమలు విధానాల ప్రకారం చర్యలకు గురి అవుతుంది.